





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 16 మే 2025

పేజీలు 8


### పొట్టకూటి కోసం వచ్చి

# పిడుగు పాటుతో మృతి..

➲ పిడుగుపాటుతో, మూడు మేకపిల్లలు, ఓ వ్యక్తి మృతి..



పిడుగు వాతతో మృతి చెందిన చంద్రశేఖర్



మృతి చెందిన మేకపిల్లలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మేకల జీవనో ఉపాధి కోసం వచ్చి పిడుగుపాటుతో మృత్యువాత పడిన సంఘటన మండలంలో యోటు చేసుకుంది. బుధవారం మధ్య రాత్రి చాగలమర్రి మండలం తిప్పనపల్లి గ్రామంలో గొర్రెలు మేకలు మేపుకునేందుకు వచ్చిన గొర్రెల కాపరి బొబ్బరి చంద్రశేఖర్ యాదవ్24 పిడుగు పడి మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే బొబ్బరి చంద్రశేఖర్ పులివెందుల తాలూకా, తొండూరు మండలం, కురవాని పల్లె గ్రామానికిచెందిన పెద్ద పుల్లయ్య పద్మావతిలకు చెందిన బొబ్బరి చంద్రశేఖర్, గొర్రెలు మేకలు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. చంద్రశేఖర్ తో పాటు జయరాముడు,గంగరాజు అనే

మిగతా 2లో



మృతిచెందిన చంద్రశేఖర్ మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు,కుటుంబ సభ్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న సిఎం చంద్రబాబు జిల్లా పర్యటించనున్న నేపథ్యంలో సి క్యాంపు రైతుబజార్, ప్రజా వేదికకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను గురువారం ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సి క్యాంపులో ఉన్న రైతు బజార్‌లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి షాపు వద్ద బిన్‌లను, నంబర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో స్వచ్ఛ ఆంధ్ర పార్క్‌కు సిఎం శంకుస్థాపన చేయనున్న సందర్భంగా అక్కడ కోడ్ ఏర్పాట్లను పరిశీలించారు. పార్కులో ప్లాంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారిని ఆదేశించారు. అలాగే కేంద్రీయ విద్యాలయం పక్కనున్న

మిగతా 2లో

● కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

● ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ

### సీఎం పర్యటన ఏర్పాట్లను

# పకడ్బందీగా నిర్వహించండి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ

### స్పీకర్ అయ్యన్న పాత్రుడికి

# ఘన స్వాగతం

- స్వాగతం పలికిన కలెక్టర్,ఎమ్మెల్యే



స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్ రంజిత్ బాష

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి ఓర్వకల్లు విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌లు ఘన స్వాగతం పలికారు. నంద్యాల జిల్లాకు వచ్చిన ఆయన

మిగతా 2లో

### మహానంది మండలంలో

# గాలి,వాన భీభత్సం

■ గత నాలుగు రోజులుగా ఉరుములు,మెరుపులు

■ భయాందోళనలో రైతులు, ప్రజలు



మెరుపులు మెరుస్తున్న దృశ్యం

వర్షం కురుస్తున్న దృశ్యం

2లో

### వైభవంగా..రమణీయంగా

# శ్రీ పాండురంగ స్వామి రథోత్సవం

◆ పాండురంగడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి



2లో

రథోత్సవంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

## సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

(మొదటి పేజీ తరువాయి)



ఖాళీ స్థలంలో ప్రజావేదిక ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. బందో బస్తు, పార్కింగ్, వేదిక తదితర ఏర్పాట్లపై ఎస్పీ, సిఎం కార్యాలయ అధికారులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు బజార్ సిఈఓ మాధవిలత, మార్కెటింగ్ కమీష నర్ అండ్ డైరెక్టర్ విజయ సునీత, జెసి నవ్య, పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్, జడ్‌పిసిఈఓ నాసరరెడ్డి, అధికారులు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును పరిశీలించారు. ఎయిర్‌పోర్టులో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎయిర్‌పోర్టు డైరెక్టర్‌ను ఆదేశించారు.

## పొట్టకూటి కోసం వచ్చి పిడుగు పాటుతో మృతి..

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు కాపర్లచే గొర్రెలను కాస్తుండగా బుధవారం అర్ధరాత్రి బలమైన ఉరుములు మెరుపు లు వర్షము రావడంతో తిప్పనపల్లి గ్రామ సమీపంలోని చెరువుకట్ట వద్ద రాత్రి మందల దగ్గర పడుకొని ఉండగా బొబ్బిరి చంద్రశేఖర్ కొంచెం దూరంలో ఉన్న వేప చెట్టు వద్దా తల వాల్చుకుని నిద్రిస్తుండగా భారీ శబ్దంతో ఉరుము మెరుపులతో వేప చెట్టు మీదుగా రావడంతో మృతి చెందడం జరిగింది. సమీపంలో ఉన్న ఇరువురు గొర్రెల కాపరులు తెల్లవారిన తర్వాత చూడగా మృత్యువాత పడ్డ బొబ్బిరి చంద్రశేఖర్ను చూసి బోరున విలపించారు. చంద్రశేఖర్ మృతి చెందినట్లు తల్లి పద్మావతికి సమాచారం అయినటువంటి, శ్రీనివాసులు( తొండూరుసాక్షివిలేఖరి) సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు, తాసిల్దార్ ఫిర్యాదు చేశారు. గొర్రెలతో జీవనం కొనసాగి స్తున్న చంద్రశేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీనివాసులు కోరారు వారి ఫిర్యాదు మేరకు చాగలమరి ఎస్సై సురేష్ విచారణ చేపట్టి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ కు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగించారు.

## మహానంది మండలంలో గాలి,వాన భీభత్సం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో గత నాలుగు రోజులుగా గాలి, వాన భీభత్సం సృష్టిస్తుంది. ప్రొద్దు గూకితే చాలు ఉరుములు, మెరుపులతో ఆకాశం ప్రజ్వరిల్లు తోంది. దీంతో రైతులు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు ఉరుముతుండగా భారీ వర్షాలకు, ఈదురు గాలులకు ప్రజలు, రైతులు పొలాలకు వెళ్ళలేక, పంటను కాపాడుకోలేక ఆందోళనకు గురవుతున్నారు. ప్రతి రోజూ రాత్రి సమయంలో భారీగా ఈదురు గాలులు వీస్తూ వర్షం కురుస్తోంది. ఎండాకాలంలో మంచి ఎండలు కాయాల్సిన సమయంలో ప్రకృతి వింతతో భారీగా వర్షాలు కురుస్తున్నా యని ప్రజలు చర్చించుకుంటున్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించుకున్న పంట అరటి, బొప్పాయి, చీని, నిమ్మ లాంటి పంటలను కాపాడుకోలేక తీవ్ర ఆందోళనకు గురవు తున్నారు. ప్రకృతి కన్నెర్ర చేస్తూ రైతన్నను మరింత నష్టాల ఊబిలోకి నెట్టుతూ వికయ తాండవం చేస్తుందంటూ రైతులు వాపోతున్నారు. ప్రజలు, రైతులు ఎక్కడ పిడుగులు పడతాయో, ప్రాణాలు హరించుకుపోతాయోనంటూ తీవ్ర ఆందోళనకు గురి చెందుతున్నారు. రాను రాను ఇంకా ఎన్ని వింతలు చూడాల్సి వస్తుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

ఓర్వకల్లు విమానాశ్రయంలో దిగడంతో అధికారులు, నాయకులు, కార్యకర్తలందరు పుష్పగుచ్చాలు, పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మండల తహశీల్దార్ విద్యాసాగర్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఓర్వకల్లు విఆర్ఓ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొక్కను అందించి స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

## నేడు క్యాంటీన్ వ్యవహారంపై స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు మెడికల్ కాలేజీలోని క్యాంటీన్ వ్యవహారం రోజు రోజుకు చర్చనీయాంశం కావడంతో క్యాంటీన్ వ్యవహారంపై చర్చించేందుకు మెడికల్ కాలేజ్ లోని అన్ని విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ సిబ్బందితో నేడు (శుక్రవారం) కౌన్సిల్ హాల్ నం దు స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్‌లో అందరి అభిప్రాయాలు తీసు కుని డిఎంఈ దృష్టికి నివేదిస్తామని పై అధికారుల ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటా మని తెలిపారు. వాస్తవంగా క్యాంటీన్ వ్యవహారం ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అంతర్గత వ్యవహారమని అయితే ఈ అంశం తరచూ వివాదాంశంగా ఉండడం కరెక్ట్ కాదని, పోలీస్ శాఖ కూడా ఈ అంశంపై విచారణ జరిపించవలసిందిగా కోరడం జరిగిందని తెలిపారు.

## వైభవంగా..రమణీయంగా శ్రీ పాండురంగ స్వామి రథోత్సవం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని పాండురంగ స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా గురువారం శ్రీ విఠలేశ్వర పాండురంగ స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తులు పాల్గొని రథోత్సవాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ,పూర్ణకుం భంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో దేవాలయాల విధ్వంసం జరిగిందని, తమ ప్రభుత్వంలో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలు, తిరునాళ్ళు, మహోత్సవాలు ప్రజలు ప్రశాంతం గా జరుపుకుంటున్నారని అన్నారు. గ్రామాలలో దేవాలయాలు మరింత అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో దేవాలయాల జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి తమ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని, అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు పాలనలో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండి తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన పాండురంగ స్వామి రథోత్సవ వేడుకల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కోవెలకుంట్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రోడ్లు అధ్వన్నంగా ఉన్నాయని, ఇప్పటికే కోవెలకుంట్ల మండలంలో నూతన రోడ్ల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలు అభివృద్ధి చేసే నాయకులను గుర్తించాలని మంత్రి బీసీ కోరారు. ఈ కార్యక్రమంలో పాండురంగ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు గడ్డం నాగేశ్వరరెడ్డి, రాజశేఖర్, మురళీకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, బీవీ ప్రసాద్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పాండురంగడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

## శ్రీ ఉమామహేశ్వరులను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన శ్రీ యాగంటి ఉమామహేశ్వరులను నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా దంపతులు గురువారంనాడు దర్శించుకున్నా రు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేసి స్వామి వారి చిత్రపటాన్ని వారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ చంద్రుడు, యాగంటిపల్లె ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాన్సన్స్ గ్రూప్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఫాదర్ జాన్ దేవదాస్, ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈజాబ్ మేళాలో ఐటీఐ, డిప్లమా, బిటెక్, ఎంటెక్, బి.ఫార్మశీ, ఎం.ఫార్మశీ, డిగ్రీ, పీజీ వరకు తగిన అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈకంపెనీలలో 2వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాంగణ నియామకాలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం చాలా గర్వంగా ఉందన్నారు.

## తైక్వాండో ఫైట్ సెమినార్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న నగర శిక్షకుడు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా నందు ఈ నెల 12నుండి 15వ తేదీ వరకు డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జాతీ య స్థాయి తైక్వాండో ఫైట్ సెమినార్ నిర్వహి ంచడం జరిగింది. ఇందులో శిక్షణను ఇచ్చేందుకు ఇరాన్ దేశం నుండి అబ్బాస్ షేకి అనే శిక్షకుడిని తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఆహ్వానించడం జరిగింది. కర్నూలు నగరానికి చెందిన శిక్షకుడు యస్ సతీష్ కుమార్ తైక్వాండో ఫైట్ సెమినార్‌లో పాల్గొని మెలకువలను అభ్యసించారు. విజ యనగరం జిల్లా డిఎస్‌డిఓ ఎస్ వెంకటేశ్వర రావు మరియు ఇరాన్ కోచ్ అబ్బాస్ షేకి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని తీసుకున్నా రు. సతీష్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు తను ఈ సెమి నార్‌లో పాల్గొని మెళకువలను నేర్చుకోవ డం జరిగిందని అలాగే ఈ సెమినార్‌లో పాల్గొనడం చాలాసంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి తైక్వాండో అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్, అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు.



## కౌలు కార్డులపై రైతులకు అవగాహన

**ఓర్వకల్లు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో గురువారం కౌలు కార్డులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి సుధా కర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. కౌలు కార్డులు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే పలు పథకాలకు అర్హత పొందుతారన్నారు. మండలానికి 1250కౌలు కార్డులు లక్ష్యంగా నిర్ధారించారని ప్రతి కౌలు రైతు తమ గ్రామ విఆర్ఓ లేదా రైతు సేవ సిబ్బందిని సంప్రదించి నమోదుకు ముందుకు రావాలని సూచించారు. ఏఈఓ భాస్కర్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నవోదయం 2.0 ద్వారా నాటుసారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు


అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో రాముునాయక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నవోదయం 2.0ద్వారా జిల్లాలో నాటుసారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాముునాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమ పటిష్ట అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, డిఎఫ్‌ఓ నాగమునేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాముునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నాటుసారా నిర్మూలన కోసం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమం ద్వారా జిల్లాలో నాటుసారా నిర్మూలన కోసం గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా నాటుసారా దుష్ప్రభావాలను వివరిస్తూ కళాజాతాల కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 19 గ్రామాఉ ఏ కేటగిరి, 19 బి, 91 సి కేటగిరిలుగా గుర్తించడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై బైండోవర్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,474 లీటర్ల నాటుసారా సీజ్ చేయడంతో పాటు 45,963 లీటర్ల పుల్లటి బెల్లం, 1250కేజీల బెల్లాని కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 198కేసులు, పోలీసు సహకారంతో 47 కేసులను కూడా నమోదు చేసి చర్యలు తీసుకోవడంతో పాటు దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెడెంట్ రవకుమార్ మాట్లాడుతూ సారావంటి నష్టదాయక పదార్థాలపై నిర్ధాక్షిణ్యంగా పోరాటం జరగాలని దీని నిర్మూలనకు ప్రభుత్వ నిష్టతో ప్రారంభించిన నవోదయ 2.0 కార్యక్రమాన్ని గ్రామస్థాయికి విస్తరించాలని సూచించారు. మత్తుకు బానిసలైన బాధితుల పునరావాసానికి అవసరమైన మానసిక, వైద్య, సామాజిక సహాయాలను సమకూర్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, స్థానిక స్వయం సేవక సంఘాల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. స్కూళ్లు, కాలేజిల్లో విద్యార్థులకు సారా దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా బాధితుల గుర్తింపు, కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు.

# ప్రతి రైతు సాగు హక్కు పత్రాలు కలిగి ఉండాలి

## – జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కౌలుకు భూమి సాగు చేసిన ప్రతి రైతు పంట సాగుదారు హక్కు పత్రాలు కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. గురువారం పులిమద్ది, రాయమాల్పురం గ్రామాల్లో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు కౌలు పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పంట నమోదు, పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సీడి, క్రాప్ ఇన్స్యూరెన్స్, పంటను ప్రభుత్వానికి అమ్ముకునేందుకు ఈ పత్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. పంట సాగుదారు హక్కు పత్రాలు ఇవ్వడానికి భూ యజమానులు సహకరించాలని తెలిపారు. దీని వల్ల కౌలుదారులకు సాగు చేసిన పంటపైన మాత్రమే హక్కు ఉంటుందన్నారు. ఈ పత్రం కాలపరిమితి 11 నెలలు మాత్రమే అన్నారు. కౌలు రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి పత్రాలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రాజశేఖర్, ఏఓ ప్రసాద్ రావు, సర్పంచు రఘురామి రెడ్డి, రైతు సంఘం నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో సేంద్రీయ ఎరువుల పై అవగాహన


రైతులకు ఎరువులను అందజేస్తున్న వ్యవసాయ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది వ్యవసాయ కళాశాలలో వరి సాగు భూముల్లో సేంద్రీయ ఎరువుల ప్రాచుర్యం, వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం గోస్పాడు మండల షెడ్యుల్ క్యాస్ట్ రైతులకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జయలక్ష్మి ఆదునిక వ్యవసాయ పద్దతుల వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. సేంద్రీయ ఎరువుల వాడకం వలన వరి పంటలో దిగుబడిని పెంచుకోవచ్చునని, సమగ్ర పోషక యజమాన్య పద్దతులను, పంట దిగుబడి చేసుకునే పద్దతులను రైతులకు వివరించారు. సేంద్రీయ ఎరువుల వాడకం వలన భావీ తరాలకు సారవంతమైన నేలను అందించవచ్చునని డాక్టర్ ఎల్ విజయభాస్కర్ సూచించారు. పంటలో మెలకువలను నేర్పుతూ ఈ అవగాహన సదస్సుల్లో పాల్గొన్న ఒక్కోక్క రైతుకు 200 కేజీల వానపాముల ఎరువులను, జీవన ఎరువులను ఉచితంగా అందజేశారు. 2025-2026 సంవత్సరం వ్యవసాయ పంచాగాన్ని ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐకార్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ పీవీ గీతా శిరీష, డాక్టర్ శివజ్యోతి, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పూల్‌లో పడి వ్యక్తి మృతి


మృతి చెందిన మహమ్మద్ ఖాశీం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలం బుక్కాపురం గ్రామ శివారులలోని ఫామ్ హౌస్‌ల వద్ద కూలి మహమ్మద్ ఖాశీం (47) అనే వ్యక్తి మృతి చెందినట్లు మహానంది ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాశీం, ఆయన భార్య రహమత్‌బీ లు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవారని అన్నారు. గత వారం రోజులుగా అక్కడ కూలీ పని చేసుకుంటున్నారని, బుధవారం సాయంకాలం చెట్లకు నీళ్లు పడుతూ ప్రమాదవ శాత్తు స్విమ్మింగ్ పూల్‌లో పడ్డారని అన్నారు. అదే సమయంలో మూర్చ వ్యాధి రావడంతో నీళ్ళల్లోనే పడి పోయారని అన్నారు. సూపర్ వైజర్ వెంకటేశ్వరరెడ్డి, మృతుడి భార్య రహమత్‌బీలు గమణించి అతనిని బయటకు తీసి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# జాతీయ క్రీడా పోటీలకు క్లస్టర్ విద్యార్థులు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ మెన్ డిగ్రీ కళాశాల స్టేడియంలోని లక్ష్యా సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్న ఫుట్‌బాల్ క్రీడాకారులు మద్దూరు రేణుక(బిఏ), బోయ శ్రీలక్ష్మి (బి.కామ్)లు ఏపి రాష్ట్ర బీచ్ సాకర్ టీంలో ఎంపికై డియూడామన్‌లో జరిగే ఖేలో ఇండియా జాతీయ క్రీడల్లో పాల్గొనుటకు వెళ్తున్న క్రీడాకారులను క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఎం ఇందిరా శాంతి, ఫిజికల్ డైరెక్టర్ వై శ్రీనివాసరెడ్డి, కోచ్ కె బ్రహ్మకుమార్ లు అభినందించారు. జాతీయ క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి కర్నూలు జిల్లా, రాష్ట్రా నికి ట్రోఫీ తీసుకురావాలని కెడిఎఫ్ఏ ప్రెసిడెంట్ ముప్పు రాజశేఖర్ ఆకాంక్షించారు.

# గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న టి. మద్దిలేటి

**సంజామలమేజర్,న్యూస్ :** సంజామల మండలం గిద్దలూరు గ్రామంలోని పుస్తక నిక్షిప్త కేంద్రంలో గ్రంథాలయ నిర్వాహకులు టి. మద్దిలేటి ఆధ్వర్యంలో వేసవి శిక్షణశిబిరము గురువారంనాడు ప్రారంభించడం జరిగింది. గ్రామానికి చెందిన విద్యార్థులకు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు కథలు చదవడం, తెలుగు మరియు ఇంగ్లీషు కాపీ రైటింగ్ రాయడం చేసినందుకు విద్యార్థులకు లక్కీడిప్ ద్వార పెన్నులు, పెన్సిల్స్ మరియు తదితర బహుమతులను గ్రంథాలయ అధికారి టి. మద్దిలేటి అందజేయడం జరిగింది.

# 17నుంచి విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు హైదరాబాద్ ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమీషనర్ బి యాదగిరి, అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మి ప్రసాద్‌ల ఆద్వర్యంలో నగరంలోని శ్రీ లక్ష్మి హైస్కూల్‌లో విద్యార్థులకు ఈ నెల 17నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పినాక కోర్స్ డైరెక్టర్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. గురువారం స్థానిక సిక్యాంపులోని టీజీవి కళాక్షేత్రంలో పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్బంగా అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మి ప్రసాద్,ఆర్‌విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్‌లు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్స్, గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ కోర్సును నగరంలోని ఎన్ఆర్ పేటలో గల శ్రీ లక్ష్మి హైస్కూల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత కోర్సుతో పాటు ఉచితంగా కోర్సు మెటీరియల్, మధ్యాహ్నం ఉచిత భోజనం, అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని మరిన్ని వివరాలకు 9177764147, 9640969891ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బిఎల్‌సి లేఔట్‌లను పరిశీలించిన హౌసింగ్ అధికారులు


లబ్దిదారులతో మాట్లాడుతున్న అధికారులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్దటేకూరు, బస్తిపాడు గ్రామాల్లోని బిఎల్‌సి లేఔట్‌లను గురువారం జిల్లా హౌసింగ్ అధికారి టి చిరంజీవి, ఈఈ వెంకటదాసు, ఏఎల్ ప్రభాకర్‌లు పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ముఖ్యంగా ఎస్సి,బిసి వారికి ఇప్పుడు ఇచ్చే యూనిట్ అమౌంట్ రూ. 1,80,000లు కాకుండ అదనంగా రూ. 50,000లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎస్‌టి వారికి రూ. 75,000లు, మగ్గం వారికి రూ. 50,000లు, చెంచుస్‌కి రూ. 1,00,000లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ అదనపు అమౌంట్ మండలంలో 38మంది లబ్దిదారులు లబ్ది పొందుతున్నారన్నారు. హౌసింగ్ ఏ, ఈఏలు పాల్గొన్నారు.

# వారసత్వ రాజకీయాలకు దూరం

- మేమున్నంతవరకు బిజెపితో ఉంటాం
- వెల్లాల లలితమధు సూదన్ వర్మ


మాట్లాడుతున్న వెల్లాల మధుసూదన్ శర్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :** వారసత్వ రాజకీయాలకు దూరం, మేమున్నంతవరకు బిజెపితో ఉంటామని బిజెపి నాయకులు వెల్లాల లలితమధు సూదన్ శర్మ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ, మున్సిపల్ కౌన్సిల్‌హాలులో అత్యవసరం సమావేశం ఏర్పాటు చేశారని, ఈ సమావేశానికి వెళ్లినప్పుడు మా ఎమ్మెల్యే పార్థసారథి, కూటమిఒ లోని ప్రధాన నాయకుల సూచనల మేరకు తాత్కాలిక చైర్మన్‌గా ఎన్నికైన ముల్లా మహమ్మద్ గౌస్‌ను చైర్మన్ హోదాలో మొదటి సారి కలవడం వలన ఏలాగో మరో వారం రోజుల్లో చైర్మన్ పదవి కోల్పోతారు. మా కుటుంబం కేవలం మేము ఉన్నంత వరకు మాత్రమే రాజకీయాలు చేస్తామని తరువాత మా పిల్లలను రాజకీయాల్లోకి తీసుకొచ్చి వారసత్వ రాజకీయాలు మా కుటుంబం చేయదని కూడ ఈ సందర్భంగా ఆయన వివరణ ఇచ్చారు. ఆదోని ఎమ్మెల్యే మాకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారని, అవసరమైనప్పుడు హైద్రాబాదులో ఉన్న అర్థరాత్రి ఫోన్ చేసిన స్పందించి సమస్యల పరిష్కారానికి మాకు సహకరిస్తున్నారని, అటు వంటి నాయకుడు ఎమ్మెల్యేను వదిలిపెట్టే సమస్యే లేదన్నారు. అమరావతినగర్ వార్డుకు సంబంధిం చిన ఓట్లు దాదాపు 390ఓట్లు సందీప్‌రెడ్డి వార్డు పరిధిలోని బీరప్ప నగర్, మేదరిగేరిలో ఉన్నాయని కౌన్సిలర్ ఎన్నికల సమయంలో మేము ఒక్కరోజు కూడ ఆ వార్డులోని ప్రజల వద్ద ప్రచారానికి వెళ్లక పోయిన సందీప్‌రెడ్డి ఆ ఓటర్లందరి వద్దకెళ్ళి నా భార్య లలితమ్మ ఓట్లు వేయాలని ప్రచారం చేశాడ ని అటువంటి వ్యక్తి ఆయన పార్టీలో రాష్ట్ర స్థాయి పదవి వచ్చినప్పుడు అభినందనలు తెలిపి శాలువ తో సన్మానించడం జరిగిందేతప్ప ప్రత్యేకంగా, రహస్యంగా చేసినటువంటి సన్మానం కాదని, మా వార్డు సమస్యలపై, మా పార్టీ తరపున, మా పోరా టాన్ని కొనసాగిస్తూనే ఉంటామని కౌన్సిలర్ తెలిపారు.

# రోడ్డు పై నిత్యం నీరు,చెత్త.. పట్టించుకోని అధికారులు




**సంజామలమేజర్,న్యూస్ః** సంజామల మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో కోవెలకుంట్ల - ముదిగేడు ప్రధాన రహదారిలో మురికినీరు, చెత్తా చెదారం , డ్రైనేజి నిర్వహణ సరిగా లేకపోవడంతో మురికి నీరు నిత్యం రోడ్డుపై ప్రవహి స్తోంది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ నుండి వేస్ట్ వాటర్ నిత్యం ప్రధాన రహదారి గ్రామ సచివాలయం ఎదుట మురికి నీరు , చెత్త నిల్వ ఉంటుంది. గ్రామ పంచాయితీ అధికారులు కనీసం డ్రైనేజి సమస్యను కూడా పరిష్కరించడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సీమలో ప్రాజెక్టుల నిర్మాణాల పై
# కార్యాచరణ చేపట్టాలి


గోడపత్రికను విడుదల చేస్తున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి సభ్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఎన్నికలలో ప్రజలకు హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వం ఇప్పటికీ కార్యాచరణ చేయకపోవడం వల్ల రాయలసీమ సమాజం తీవ్ర ఆవేదనలో ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. సిద్దేశ్వరం అలుగు 9వ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 31న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజా బహిరంగ సభ విజయవంతంలో భాగంగా గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో గోడపత్రికలను సమితి కార్యవర్గ సభ్యులు విడుదల చేశారు. ఈసందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ 2009 సంవత్సరంలో వచ్చిన వరదల ప్రభావంతో శ్రీశైలం రిజర్వాయర్ దగ్గర భారీ గొయ్యి ఏర్పడడంతో శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. 2009లో వచ్చిన వరదల తరువాత నేటి వరకు ఉన్న ప్రభుత్వాలు శ్రీశైలం ప్రాజెక్టు భద్రత గురించి పట్టించుకోకపోవడం వల్ల ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించడం అభినందనీయమే గాని ఇప్పటి వరకు తనకు తెలిదని సీఎం చెప్పడం రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ ఏవి దంగా ఉందో సీఎం అర్థం చేసుకోవాలని తెలిపారు. రాయలసీమలో తెగిపో యిన అలగనూరు, కొట్టుకునిపోయిన అన్మయ్య, గోరుకల్లు రిజర్వాయర్లపై కూడా సీఎం క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకుని తక్షణమే స్వీయ పర్య వేక్షణలో కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. రాయలసీ మకు జరుగుతున్న అన్యాయాలు, వివక్షతపై ఈ నెల 31న సంగమేశ్వరంలో జరిగే సభలో ప్రభుత్వ తీరును ఎండగడతామన్రాఉ. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమితి ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, సుధాకర్‌రావు, భాస్కర్‌రెడిడ, కొమ్మా శ్రీహరి, కృష్ణమోహన్‌రెడ్డి, కన్వీనర్ మహబూబ్‌బాషా, రాఘవేంద్రగౌడ్, నరసింహులు, మహమ్మద్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేసిన తాటికొండ బుగ్గరాముడు


బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ జన్మదినం సందర్భంగా వార్డులోని 200 మంది వృద్ధులు, పేదలు, నిరాశ్రయులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మంత్రి ఫరూక్ జన్మదిన వేడుకలను ప్రజలు, నాయకులు ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. బుగ్గరాముడు మాట్లాడుతూ ఫరూక్ నంద్యాల ఎమ్మెల్యే కావడం అదే విధంగా మంత్రి స్థానంలో ఉండటం నంద్యాల ప్రజల అదృష్టమన్నారు. జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు తాటికొండ మహేష్ బాబు, ఇమామ్ హుస్సేన్, చిన్నరాముడు, రమణ, రత్నంశెట్టి, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాల గురించి అవగాహన కార్యక్రమం


కౌలు రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎ.ఒ

**అవుకుమేజర్,న్యూస్ :** అవుకు మండలంలోని సింగనపల్లె రైతు భరోసా కేంద్రం నందు మరియు అవుకు గ్రామంలోని మండల రెవెన్యూ కార్యాలయం నందు మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఒ మాట్లాడుతూ కౌలు రైతులకు కౌలు కార్డులు అత్యంత ఆవశ్యకం మరియు ఉపయోగం అని తెలిపారు. పంట సాగు హక్కు పత్రాలు పొందడం చేత కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలను ఈ పంట నమోదు జరుగుతుంది. ప్రకృతి వైపరిత్యాల వలన పంట నష్ట పరిహారం, పంట భీమా, అన్నదాత సుఖీభవ వంటి వివిధ ప్రభుత్వ పథకములు పొందే అవకాశం ఉటుంది. ఈ కార్డుల వలన కౌలు రైతులకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. కౌలు కార్డులు పొందుటకు రైతులు సంబంధిత వి.ఆర్.ఒ కు ఆధార్, పొలం పాస్‌బుక్ మరియు కౌలు రైతు ఆధార్ జత చేసి దరఖాస్తు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రజావేదిక సభా ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే


ఏర్పాట్లును పరిశీలిస్తున్న నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 17న జిల్లా పర్యటనలో భాగంగా పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 20వ వార్డు కేంద్రీయ విద్యాలయం సమీపంలో ప్రజావేదిక జరిగే సభ ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డిలు ఏర్పాట్లను పరిశీలించారు. వీరితో పాటు టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజేశేఖర్, ప్రభుత్వ అధికారులు వున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన దేవాలయ భూముల వేలంపాటలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఇంజేడు గ్రామంలో దేవాలయ భూముల వేలం పాటలు దేవాదాయ శాఖ అదికారులు ఈవో చంద్రుడు, హరిచంద్రారెడ్డి, గోపీల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర, శ్రీ వెంకటేశ్వర, శ్రీ భోగేశ్వర స్వామి ఆలయాలకు చెందిన 52.14 ఎకరాల భూమిని రూ.5.49 లక్షలకు రైతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గజ్జల కృష్ణారెడ్డి, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కె.విశ్వనాథ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వేలం పాట సందర్భంగా ఉయ్యాలవాడ ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.


వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు బాసట

### – ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు బాసటగా నిలుస్తుందని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వేల్పనూరు ఆయన స్వగ్రామం వద్ద నియోజకవర్గానికి చెందిన 35 మందికి వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా రూ.16,23,711 చెక్కులను లబ్ధిదారులకు ఆయన గురువారం పంపిణీ చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా అపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను అందిస్తున్నామని అన్నారు. వైద్య సహాయ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, లబ్ధిదారులు తమకు సీఎం సహాయ నిధి అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి ప్రజావేదిక సభను విజయవంతం చేయాలి – ఎమ్మెల్యే



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజావేదిక సభకు నాయకులు, కార్యకర్తలు, తెదేపా అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిలు కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు.

## సౌభాగ్య పౌండర్ నిషేధం పై విస్తృత ప్రచారం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఆత్మహత్యలు చేసుకోవడానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన సౌభాగ్య పేడ రంగు విక్రయాలపై ప్రభుత్వం గత నెల నిషేదం విధించింది. అయినప్పటికీ కూడా ఈ మధ్య ఈ రంగు పౌడర్ కారణంగా కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడటం అందరికీ ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు ఉయ్యాలవాడతో పాటు మాయలూరు, తుడుములదిన్నె గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కిరాణా దుకాణదారులకు ఈ విషయంపై నోటీసులు అందించారు. ఈ రంగు పౌడర్‌ను అమ్మడానికి ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణాదారులను హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు జయరామ్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తుడుముల దిన్నెలో కిరాణం షాపు యజమానికి నోటీసు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి

### నంద్యాల ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పేద రోగులకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చేస్తామని, 600 పడకలకు ఏర్పాటు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం సాయంత్రం నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి నిధుల కొరత రాకుండా చూస్తామని, నంద్యాల మెడికల్ కళాశాల ఆవరణంలో సూపర్ స్పెషాలిటీ విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి పేషెంట్‌ను కర్నూలు జీజీ హెచ్‌కు రెఫర్ చేయవద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరికి ఎంపీ సూచించారు. గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, తదితర రోగులకు ఇక్కడే మంచి వైద్యం అందించాలని చెప్పారు. ప్రతి పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటకు వ్రాయవద్దన్నారు. ఆసుపత్రి ఆవరణంలో పారిశుధ్య మెరుగుదలకు, ఆసుపత్రికి వచ్చిన మహిళలకు విశ్రాంతి తీసుకునేందుకు నూతన గది నిర్మాణం చేసేందుకు



మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎంపీ వెంట ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎడీ మస్తాన్, డాక్టర్ సలీమున్నీసా, సెంట్రల్ సివిల్ సప్లయ్ మెంబర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి, జోనల్ రైల్వే వినియోగదారుల కన్సల్టెంట్ కమిటీ మెంబర్ వెంకట రంగయ్య, బీఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వేదిక సభను సమిష్టిగా విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



హాజరైన నాయకులు, కార్యకర్తలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గంలోని కర్నూలు కల్లూరు అర్బన్ 20వ వార్డు నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఈ నెల 17న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర, ప్రజావేదిక సభకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను సమిష్టిగా విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జివేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఓర్వకల్లు మండల నాయకులతో ఎమ్మెల్యే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ కార్యక్రమం పి4 మార్గదర్శి బంగారు కుటుంబం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, ప్రజావేదికకు వస్తున్న సిఎం చంద్రబాబునాయుడు పర్యటనను అందరం సమిష్టిగా కలిసి విజయవంతం చేసుకుందామన్నారు. అలాగే ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వినర్ గోవిందరెడ్డి, లక్ష్మి కాంతరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, విజయుడు, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, కన్నమడకల సుధాకరయ్య, సర్కార్, చంద్రమౌళీశ్వరరెడ్డి, కాల్వ రజాక్, కాటినేని నారాయణ, లొద్దిపల్లె పరమేశ్వర్‌రెడ్డి, పెద్ద గిడ్డయ్య, మణి మోహన్ రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## నేటి తరం నాయకులకు మంత్రి ఫరూక్ ఆదర్శనీయులు

### – ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నేటి తరం యువ రాజకీయ నాయకులకు న్యాయ శాఖ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదర్శనీయులని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. గురువారం మంత్రి ఫరూక్ జన్మదినం సందర్భంగా కేక్‌తో ఎంపీ శబరి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఫరూక్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## అన్నదానం గొప్పది

**డోన్, మేజర్‌న్యూస్:** అన్నిదానాల లోకెళ్ళ అన్నదానం ఎంతో గొప్పదని నందిష్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు అన్నారు. నడిమింటి నందీష్ 27వ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని పాతబస్టాండ్‌లో మిత్రులు, కుటుంబ సభ్యుల సహకారంతో నందీష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మందికి ఆహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా మే 15వ తేదిన జయంతి, జనవరి 14వ తేది వర్ధంతిని పురస్కరించుకొని వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



## భళా..భళారా బసవన్న

**– 12ఎకరాల భూమిని 4గంటల్లో దున్నివేత**

**– హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, రైతులు**



గుంటక దున్నుతున్న ఎద్దులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో 12ఎకరాల భూమిని 4గంటల్లో దున్ని భళా..భళారా బసవన్న అని పేరును ఆ ఎద్దులు సంపాదించుకోవడం జరిగింది. గురువారం జంపాపురం గ్రామానికి చెందిన వణికేరి ఈశ్వర్‌రెడ్డి అనే రైతుకు చెందిన ఎద్దులు ఉదయం తెల్లవారుజామున 4గంటలకు గుంటకను కట్టడం జరిగింది. అయితే ఈ 12 ఎకరాల పొలంను తెల్లవారుజాము 4గంటల నుండి ఉద యం 8గంటలలోపు 4గంటల్లో దున్ని భళా.. భళారా బస వన్న అన్న పేరును సంపాదించుకోవడం జరిగింది. దున్నడంతో గ్రామస్తులు, రైతులు హర్షంవ్యక్తంచేయడం జరిగింది. దీనితో ఎద్దులను రైతులు తప్పిళ్ళతో గ్రామ పురవీధులుగుండా ఊరేగింపుచేసి సన్మానించారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామంలో తలారి నాగరాజు అనే వ్యక్తి గురువారం ఉరేసుకొని చనిపోవడం జరిగింది. అయితే



బంధువుల వివరాల మేరకు తలారి నాగరాజుకు అప్పుడప్పుడు కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడు. అయితే గురువారం కడుపునొప్పి తీవ్రంగా ఉండడంతో తట్టుకోలేక పొలంలో ఉన్న వైర్‌ను తీసుకొని ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

ఉరివేసుకొని చనిపోయిన తలారి నాగరాజు(ఫైల్‌ఫోటో)

సూర్య

శుక్రవారం | 16 మే 2025

# సబ్సిడీ కింద గ్రాసం, గడ్డి విత్తనాలు పంపిణీ



గడ్డి విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రైతులు గ్రాసం కొరత తో ఇబ్బందులు పడకుండ ఉండేందుకు గాను ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ కింద రైతులకు గ్రాసం ను అందజేస్తున్నట్లు పశువైద్యాదికారి వెంకటేశ్వర్లు తెలి పారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లకు 72 గ్రాసం బ్యాగ్లు వచ్చాయన్నారు. ఒక్కొక్క బ్యాగ్లో 50 కేజిల గ్రాసం ఉంటుందన్నారు. ఒక బ్యాగ్ ధర రూ.1150 కాగా రైతులకు 50శాతం సబ్సిడీ కింద గ్రాసం అందజేస్తుందని తెలిపారు. గోనెగండ్ల కు 40 బ్యాగ్లు, ఐరన్బండ, గంజహళ్లి, అగ్రహారం, బైలుప్పల గ్రామాలకు గ్రామానికి 8 బ్యాగ్ చొప్పున అందజేస్తున్నమని మిగిలిన గ్రామాలకు త్వరలో గ్రాసం బ్యాగ్లను అందజేస్తామన్నారు. అలాగే తమ పొలాలలో పశువుల కోసం గడ్డిని సాగుచుసుకునే రైతుల కోసం ప్రభుత్వం ఉచితంగా గడ్డి విత్తనాలను పంపిణీ చేస్తుందని మండలంలోని 23 రైతు సేవా కేంద్రాలలో గడ్డి విత్తనాలు ఉన్నాయని ఆసక్తి గత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొంత మంది రైతుకు గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, టీడీపీ నాయకులు బేతాలబడేసా, రంగస్వామినాయ డు, అడ్వకేట్ చంద్రశేఖర్, నూరహమ్మద్, శ్రీధర్, మాబువలి వ్యసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన పేదింటిబిడ్డ



విద్యార్థినిని సన్మానిస్తున్న సంగాల సర్పంచ్ బి. హనుమంతు, హెచ్ఎం. సునీల్ రాజ్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం సంగాల గ్రామానికి చెందిన ఎస్సి.కాలనీ చెందిన సుధాకర్ కుమార్తె ప్రేమవర్ణ ఏపీఆర్ జేసి ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచింది. బైపిసి విభాగంలో 150/108మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 276వ ర్యాంక్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రేమవర్ణను స్థానిక పాఠశాల హెచ్ఎం. సునీల్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ సర్పంచ్ బోయ హనుమంతు,మాజీ సర్పంచ్ గొల్ల హనుమంతు మరియు గ్రామ పెద్దలలు అభినందించి సన్మానిచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ బి. హనుమంతు మాట్లాడుతూ గురుకుల ఏపిఆర్జేసి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 276ర్యాంక్ సాధించడం కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి గర్వకారణం అని కొనియాడారు. ప్రేమవర్ణ తరగతి గదిలో ఏప్పుడు చురుకుగా వుండేదని ఇలాంటి వారికీ ప్రోత్సహం అందిస్తే తప్పకుండా గోప్ప స్థాయిలో చూడగలమని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం మాకెంతో సంతోషంగా గర్వగా ఉందని పాఠశాల హెచ్ఎం. సునీల్ రాజ్ అన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ,ఈ ఓ పి ఆర్ డి



**దొర్నిపాడు, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపిడిఓ సావిత్రి, ఈ ఓ పి ఆర్ డి నాగ అనసూయ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన నీటిని గ్రామ ప్రజలకు సరఫరా చేయాలనీ మోతదుకు మించి కెమికల్స్ వాడ రాదని మంచిగా ఫిల్టర్ అయిన నీటిని వాడాలని ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కే, సావిత్రి, ఈ ఓ పి ఆర్ డి నాగ అనసూయ, పంచాయతీ కార్యదర్శులు మహేష్, నాగార్జున వాటర్ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు .

# సోలార్ వద్దు.. వ్యవసాయమే ముద్దు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** దేశంలోనే అత్యంత నాణ్యమైన విత్తనాలు గతంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేసే స్థాయిలో ఉన్న నల్లరేగడి పొలాలు కలిగిన తంగడంచ ఫారం భూముల్లో సోలార్ ఏర్పాటు చేయడం తగదని సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు పేరొన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఫారం భూములు యువతకు ఉపాధి కల్పించేవని ఇప్పుడు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందనుకుంటే సోలార్‌కు అప్పగించడానికి ప్రయత్నం చేస్తుందని మెట్ట ప్రాంతాలకు సోలార్ భూములు ఉపయోగించాలని అంతేకాని వ్యవసాయ అభివృద్ధికి ఉపయోగపడే భూములను కాదని అన్నారు. సోలార్‌కు భూములను కట్టబెడితే ఊరుకునేది లేదని అన్నారు. భాస్కరాపురం, తంగడంచ, తదితర గ్రామాల ప్రజలు ఈ భూములపై ఆధారపడ్డారని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మెగా సీడ్ పార్కును ప్రారంభించారని ఈ పార్కు పరిధిలోకి భూములను తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని తెలిపారు. లేని పక్షంలో కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నరసింహ, శ్రీరాములు, మగ్బుల్ బాషా, పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది మృతి తీరనిలోటు



నివాళులర్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** సీనియర్ న్యాయవాది వడ్ల ఈరన్న ఆకాల మరణం చెందడం బాధకరమని జూనియర్‌సివిల్ జడ్జి జ్యోష్ణదేవి, బార్ అసొసియేషన్ అధ్యక్షులు మధుబాబు, సీనియర్ న్యాయవాదులు ఏల్లారెడ్డి, సురేష్, కృష్ణలు పేర్కొన్నారు. పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విధులు నిర్వహిస్తున్న సీనియర్ న్యాయవాది ఈరన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, గురువారం న్యాయవాది స్వగృహంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకొన్న న్యాయవాదులు ఈరన్న మృత దేహాన్ని పరామర్శించి ఘన నివాళలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాదులు అందరితో కలివిడిగా ఉంటూ, అప్యాయంగా పలకరించి స్నేహ పూర్వకంగా ఉండే సీనియర్ న్యాయవాది ఈరన్న అకాల మరణం బార్ అసొసియేషన్‌కు తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సత్యనారాయణ, రవి, ప్రకాష్, సోమప్ప, శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్ ఆచారి, సాంబ, రవితేజ, గుమాస్తాలు నూర్ బాష, మూర్తి, మంజునాథ్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అయ్యలూరు, వైఎస్సార్ నగర్‌లలో యుపి ఉర్దూ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్‌కు సహకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమాతె ఇస్లామి హింద్ మరియు కార్వానే ఉర్దూ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ఆయా గ్రామాల ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసి పేద ముస్లీం పిల్లలు డ్రాపౌట్ కాకుండా ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు, జిల్లా విద్యాధికారులు, ఉర్దూ డిప్యూటి డిఈఓ అస్మద్దీన్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాలిసెట్‌లో ఆత్మకూరు విద్యార్థినికి జిల్లా ర్యాంక్

**– ఆన్‌లైన్ కోచ్ బాలరాజుకు ప్రత్యేక అభినందనలు**



జిల్లా ర్యాంక్ సాధించిన షేక్ ఆర్షియా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఎపి పాలిసెట్ ఫలితాల్లో ఆత్మకూరుకు చెందిన షేక్ ఆర్షియా జిల్లా ర్యాంకు సాధించి అత్యంత ప్రతిభ కనపరిచినట్లు ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ నిర్వాహకులు, ఆంగ్ల అధ్యాపకులు బాలరాజు తెలిపారు. ఆత్మకూరు ప్రాంతంలోని విద్యార్థులకు పాలిసెట్ కోసం ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టణానికి చెందిన షేక్ ఆర్షియ 95 మార్కులు సాధించి జిల్లా ర్యాంక్ సాధించింది. దీంతో ఆర్షియా తల్లిదండ్రులతో పాటు ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ తీసుకున్న ఆంగ్ అధ్యాపకులు బాలరాజు సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. విద్యార్థి ఆర్షియాను అభినందిస్తు పర్తి విద్యార్థి కూడా సాంకేతిక రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తు అన్ని వేళల అందు బాటులో ఉంటానని, విద్యార్థుల విజయమే తన విజయంగా భావిస్తానని అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని తమ బంగారు భవిషత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు.

# ముస్లిం సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



మాట్లాడుతున్న నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ముస్లిం సమస్యల పరిష్కారానికినిరంతరం కృషి చేస్తున్నామని అవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు ఇస్మాయిల్‌బేగ్, పసివుల్లా ఖాద్రి అన్నారు. పట్టణంలోని స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముస్లింలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని సచార్, రంగనాథ్ మిశ్రా కమిటీలునివేదికలో తెలిపాయన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తమదృష్టికి ముస్లింసోదరులు తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్థిక ఇబ్బందులతో పెళ్లిళ్లు చేయలేక ఇబ్బందులు పడుతున్న ముగ్గురు పేద ముస్లిం అమ్మాయిలకు ఆవాజ్ కమిటీ తరపున దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించామన్నారు.. ఈ సంవత్సరం కూడా పేద ముస్లిం అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు.ఇవే కాక తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామన్నారు. ఆవాజ్ కమిటీ నాయకులు మసివుల్లా, గౌస్, సద్దాం, జిలాన్ పాల్గొన్నారు.

# కటారుకొండలో కామ్రేడ్ నక్కి రామన్న 35 వ వర్ధంతి



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని కటారుకొండ గ్రామంలో కామ్రేడ్ నక్కి రామన్న 35 వ వర్ధంతి సందర్భంగా నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం. రంగనాయుడు పాల్గొని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ఎం. రంగానాయుడు మాట్లాడుతు భూస్వామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి నక్కి రామన్న అమరుడైయ్యాని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఖలీల్ భాషా, కటార్‌కొండ గ్రామ కార్యదర్శి, గొల్ల వెంకట రాముడు , ఆర్‌బి. చిన్నమాధులు, దయ్యాల లక్ష్మన్న, కోరి బజారి, చాకలి కిష్టయ్య, పుల్లయ్య, రమణ బోయిని రామంజనేయులు, హర్ష వర్ధన్, గోపాలు, నాగరాజు, ఇంకా పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గోని ఘనంగా నివాళులు అర్పించారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత .. కేసు నమోదు



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి బెళగల్ మండలం తుంగభద్ర నదినుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ. పరమేష్ నాయక్ తెలిపారు. ఎస్ఐ. తెలిపిన సమాచారం మేరకు తిమ్మందొడ్డి గ్రామానికి అనుకోని వున్న తుంగభద్ర నదినుండి అక్రమంగా ఇసుకను తరకిస్తున్న తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మండలం తుపత్రాల గ్రామానికి చెందిన సూర్య మహేష్ గౌడ్ (30) టీఎస్.33టి4366నెంబర్ గల ఇంజిన్ ట్రాక్టర్,టీఎస్33టి4367 గల ట్రాలీతో అక్రమంగా ఇసుకను తరలిస్తు పెట్టుబడ్డారని ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ. పరమేష్ నాయక్ తెలిపారు.

# దొంగతనం కేసులో దొంగ అరెస్టు, రిమాండ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**

నగరంలోని షరీన్ నగర్‌లో ఉన్న ఓ కిరాణ షాపులో దొంగతనానికి పాల్పడిన గజ్జి ప్రబాస్ అలియాస్ గజ్జిగాడు అనే దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు 4వ పట్టణ ఎస్ఐ గోపినాథ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగరంలోని పలు దొంగతనాల్లో నింధితుడిగా ఉన్న గజ్జి ప్రభాస్ గతవారం షరీన్ నగర్‌లోని లక్ష్మిరెడ్డి కిరాణ షాపులో అర్ధరాత్రి దొంగతనానికి పాల్పడ్డాడు. షాపులో ఉన్న రూ.15వేల నగదుతో పాటు కొంత కిరాణ సరుకును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. లక్ష్మిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి గురువారం షరీన్ నగర్ ఆటో స్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న గజ్జి ప్రభాస్‌ను పట్టుకుని విచారించగా దొంగతనం నేనే చేశానని ఒప్పుకోవడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఆయన తెలిపారు.

# కౌలు కార్డులపై రైతులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని బాచేపల్లి ఆర్ కృష్ణాపురం, ఎస్ లింగం దిన్నె గ్రామాలలో కౌలు రైతులకు కౌలు కార్డులపైఅవగాహన సదస్సు నిర్వహించారు. కౌలు కార్డు ఉండటం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గురించి మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్నదాత సుఖీభవ పథకం కూడా జూన్ నుండి ప్రారంభమవుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కౌలు రైతులకు కౌలు కార్డు తప్పనిసరి


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి రంగా నేతాజీ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి గ్రామంలోని మూడవ రైతు సేవ కేంద్రం నందు స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాల గురించి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఒమాట్లాడుతూ కౌలు రైతులకు కౌలు కార్డులు అత్యంత ఆవశ్యకం మరియు ఉప యోగం అని తెలిపారు. పంట సాగు హక్కు పత్రాలు పొందడం చేత కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలను ఈ పంట నమోదు జరుగుతుంది. ప్రకృతి వైపరిత్యాల వలన పంట నష్ట పరిహారం, పంట భీమా, అన్నదాతా సుఖిభవవంటి వివిధ ప్రభుత్వపథకములు పొందేఅవకాశం ఉంటుంది. ఈ కార్డుల వలన కౌలు రైతులకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. కౌలు కార్డులు పొందుటకు రైతులు సంబంధిత వి.ఆర్.ఒ కు ఆధార్, పొలం పాస్‌బుక్ మరియు కౌలురైతు ఆధార్ జత చేసి దరఖాస్తు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ భూములు రీ సర్వే చేయండి..ఆర్డిఓ నాగజ్యోతి



**పాములపాడు మేజర్ న్యూస్ :** అగ్రిగోల్డ్ భూములను రీసర్వే చేయాలని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి అన్నారు గురువారం మండలంలోని మిట్ట కందల గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో రైతుల నుంచి అగ్రిగోల్డ్ భూములను కొనుగోలు చేసిందన్నారు ఈ భూములను గతంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో అగ్రిగోల్డ్ భూములను కూడా రీ సర్వే చేయాలని సిబ్బందిని ఆదేశించారు రీ సర్వే పకడ్బందీగా చెయ్యాలని రైతులతో సమయానం పాటిస్తూ పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. ఆమె వెంట డిప్యూటీ ఎమ్మార్వో పటాన్ బాబు, రీ సర్వే డిటి సుప్రియ, ఆర్ఐఖాజాబీ,మండలసర్వేకరిముల్లావీఆర్వోముర్తుజాతదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం



**గూడూరు మేజర్ న్యూస్:** టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కురువ వెంకట రాముడు పేర్కొన్నారు. పెంచికలపాడు గ్రామంలో గురువారం టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేడి సి సి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు గ్రామంలో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులుకార్యకర్తల సమక్షంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో టిడిపి పాలన బాగా పనిచేస్తుందని, ఎంతో విశ్వాసం, నమ్మకంతో గత ఎన్నికల్లో గెలిపించడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి టిడిపి పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సురేష్, గోపాల్ రెడ్డి ఎంపీటీసీ పోతురాజు మద్దిలేటి గాదే నాగేష్, పోతురాజు చంద్రశేఖర్, కర్ణం యుగంధర్ బండారి తిరుపాలు, పత్తి రవి, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు విడుదల అవుతున్నాయి.. గృహనిర్మాణాలు పూర్తి చేయండి


అయ్యకొండలో నిలిచిపోయిన గృహాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో, హౌసింగ్ఎఈ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో నిధులు అందక నిలిచిపోయిన గృహాలకు ఈ ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది కావున త్వరగా పెండింగ్లో ఉన్న గృహాలను పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో మణిమంజరి, హౌసింగ్ ఏఈ షేక్షావలి కోరారు. గురువారం మండల పరిధిలోని అయ్యకొండ గ్రామంలో ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ పర్యటించారు. గృహనిర్మాణాలను మధ్యలోనే నిలిపివేసిన లబ్దిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం గతంలో హౌసింగ్ స్కీం కింద మంజూరై సగంలో నిలిచి పోయిన ఇండ్ల నిర్మాణం కోసం అదనపు నిధులను విడుదల చేస్తుంది. ఇండ్ల నిర్మాణ పనులకువెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వ గృహాలు మంజూరు అయ్యాయి. అందులో ఎన్ని నిర్మాణ పనులు పూర్తి అయ్యాయిఇంకాఎన్ని పెండింగ్లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఎంపీడీవో అడిగారు. గతంలో గోనెగండ్ల మండలంకు 1176 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 443 గృహనిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. మిగతావి పలు రకాల స్టేజిల దగ్గర నిలిచిపోయాయనితెలిపారు. ఇళ్లు మంజూరైన లబ్దిదారునికి ప్రభుత్వ నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు మంజూరు అయే న్యవని అయితే ఆ పాత బిల్లుతో పాటు ఆదనంగా బీసీ, ఎస్సీ లకు మరో రూ.50వేలు, ఎస్టీలకు రూ. 75వేలు విడుదల చేస్తున్నట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. ఇప్పటికే మండలంలో 139 మంది లబ్ధిదారులకు అదనపు బిల్లు మంజూరైనట్లు ఆయన పెర్కొన్నారు. కావున లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పిడుగు పాటుకు రెండు గడ్డివాములు దగ్ధం


పిడుగు పాటుకు కాలిపోయిన గడ్డివాములు

**దొర్నిపాడు ,మేజర్ న్యూస్ :** మండలంలోని క్రిస్టిపాడు గ్రామంలో గురువారం తెల్లవారుజామున 1.15నిమిషాలకు పిడుగు పడడంతో గ్రామానికి చెందిన మద్ది సుబ్బారావు, మద్ది నాగరాజు లకు చెందిన రెండు గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి తెల్లవారుజామున, గాలి, పెద్ద ఉరుములు, మెరుపులతో వర్షం మొదలయింది పెద్ద శబ్దం తో మెరుపు లో పిడుగు పడటం జరిగింది పక్కనే ఎస్ సి కాలనీ ప్రజలు పిడుగు పాటుకు భయబ్రాంతులకు లోనయ్యారు అదే పిడుగు కాలనిలో ఇళ్లపై పడి ఉంటే ప్రాణ నష్టం జరిగేదని గడ్డి వాములపై పిడుగు పడటంతో కాలనీ వసూలు పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలనుప్రక్కనే ఉన్న గడ్డివాములకు వ్యాపించకుండా పూర్తిగా అర్పివేయడం జరిగింది.

# 58 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..

**విజిలెన్స్ అధికారుల దాడులు**

**మిల్లు యజమానిపై కేసు నమోదు..**


పట్టుబడ్డ బియ్యంతో సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్ వద్ద ఉన్న మల్లికార్జున రైస్ మిల్ పై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 58 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. అధికారుల కు వచ్చిన సమాచారం మేరకు సంతోష్ నగర్ దగ్గర ఉన్న మల్లికార్జున రైస్ మిల్ లో అక్రమంగా పిడిఎస్ రైస్ ను నిలువ ఉంచారని సమాచారం అందడంతో విజిలెన్స్ అధికారులు డి సి టి వో వెంకటరమణ. ఎస్సై నరేంద్ర భూపతి తన సిబ్బంది అశోక్, మదన్ గౌడ్ తో గురువారం దాడి చేసి మిల్లులో ఉన్న 119 ప్లాస్టిక్ బ్యాగులో నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని (58 క్వింటాళ్లు) సీజ్ చేసి సివిల్ సప్లై అధికారులకు అప్పచెప్పారు. సివిల్ సప్లై అధికారి ఏఎస్ఓ వెంకట్రాజు ఎఫ్ ఐ రాజశేఖర్ రెడ్డి ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ కు తరలించారు మిల్లు యజమాని రావెళ్ల శ్రీనివాసరావు అదుపులోకి తీసుకొని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :**

ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ ఇంచార్జీ భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11సంవత్సరాలు కావస్తున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నేరవేర్చలేదన్నారు. నిరుపేదలకు రూ.15లక్షలు అకౌంట్లలో జమ చేస్తామని చెప్పి జమ చేయలేదన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరచేయడం విడ్డూరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రం నుండి నిధులు రాబట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రత్యేక హోదా అడుగకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల కార్యదర్శి దస్తగిరి, వీరేష్,, గాబ్రేల్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్ జన్మదినాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు మందుల పంపిణీ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** గురువారం రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ 75వ జన్మదినోత్సవం పురస్కరించుకుని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ సౌజన్యంతో దివ్యాంగులకుసేవాకార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమసంఘంఅధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అతిథులుగా పాల్గొని 20 మంది దివ్యాంగులకు 15వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులను అందజేశారు. ఐఎంఏ నంద్యాల, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్తంగా గత 15 సంవత్సరాలుగా దివ్యాంగులకు అందజే స్తున్న ఉచిత ఓపి హెల్త్ కార్డులను ఫరూక్ జన్మదినోత్సవం సందర్భంగా పది మంది దివ్యాంగులకు కొత్తగా కార్డులు అందజేయడం జరిగింది. డాక్టర్ రవికృష్ణ ,డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ మంత్రివర్యులు ఫరూక్ గత 40 సంవత్సరాలుగా పురపాలక, ఆరోగ్య, విద్యా, చక్కెరశాఖల మంత్రిగా,ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్‌గా నంద్యాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, ప్రభుత్వ కళాశాలకు నూతన భవనాలు, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి పడకల సంఖ్య పెంపు, ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణం, ఎన్టీఆర్ టౌన్ హాల్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,నంద్యాల అభివృద్ధిలో వారి కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మంత్రిఫరూక్ భవిష్యత్తులోమంచి ఆరోగ్యంతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని నంద్యాల ఐఎంఏ, కళా రాధన,నంద్యాలదివ్యాంగుల సంక్షేమ సంఘం,నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం,లయన్స్ క్లబ్, క్రీడా సంఘాల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య ప్రధాన కార్యదర్శి రామలింగం, జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశీస్సులతో ఇద్దరం ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చాం



మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు



అన్నదానం చేస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్,నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు ఆశీస్సులతో నేను, మంత్రి ఫరూక్ ఇద్దరం ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చామని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. గురువారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మ దినం వేడుకల్లో ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డిలు పాల్గొన్నారు. తాను, ఫరూక్ ఎన్టీఆర్ మంత్రి వర్గంలో కలిసి పని చేశామని స్పీకర్ పేర్కొన్నారు. మొదట ి సారిగా ఇద్దరికి ఒకేసారి మంత్రి పదవులు వచ్చాయని అన్నారు. నాటి నుంచి నేటి వరకు పార్టీలో కొనసాగుతున్నామని అన్నారు. ఫరూక్ అంటే తనకు అమితమైన ప్రేమ అని అన్నారు. తాము ఇరుగు పొరుగు ఇళ్లల్లో నివాసం ఉండేవారమని తెలిపారు. ఫరూక్‌ను రాజకీయంగా అందలమెక్కించిన నంద్యాల ప్రజలకు జీవితాంతం సేవా చేస్తుంటానని తెలిపారు.

**అట్టహాసంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు :** రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ 75వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీల నేతలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పట్టణ ప్రజలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పట్ల అభిమానంతో అభిమానులు కేక్‌కట్ చేసి ఫరూక్ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలన్నారు. సేవా కార్యక్రమంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి, వైయస్సార్ నగర్, పరివర్తన లైఫ్ సెంటర్, అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేయడం జరిగింది.

# బనగానపల్లెలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేస్తాం – డోన్ డీఎస్పీ శ్రీనివాసులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డి.ఎస్పీ శ్రీనివాసులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేస్తామని డోన్ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. అలాగే స్థానిక సి.ఐ, ఎస్.ఐలను ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. గురువారంనాడు బనగానపల్లె లోని పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డోన్ డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టలని ప్రధాన కూడళ్లలో పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. దద్దనాల వద్ద గతంలో ఎన్నో ప్రమాదాలు సంభవించాయని అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా బనగానపల్లె పోలీసులు ఆ ప్రాంతంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు తగ్గించారని అన్నారు. అలాగే ఆరుగురిపై రౌడీషీట్ ఒపెన్ చేశామని అందులో బనగానపల్లె పట్టణానికి చెందిన అత్తార్ జావిద్ హుసేన్ అనే వ్యక్తి గతంలో రెచ్చగొట్టే వాఖ్యలు చేశారని రాబోయే రోజుల్లో కూడా రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. చెర్లోకొత్తూరు గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల పాపకి ఒక వ్యక్తి రేప్ చేశాడని తల్లిదండ్రులు ఫిర్యాదు ఇవ్వడం ఫోక్సో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ ప్రవీన్ కుమార్, సి.ఐ మంజునాథ్, ఎస్.ఐ దుగ్గిరెడ్డి పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని.. సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత సైన్యానికి ప్రపంచంలోనే ఒక గుర్తింపు వచ్చిందని ఉగ్రవాద దాడిని తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేసిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం టిజీవి కళాక్షేత్రంలో ఆరవరోజు జై జవాన్ కల్చర్ జరిగింది. కార్యక్రమంలో పౌరాణిక రంగస్థల నటుడు షణ్ముఖి ఆంజనేయరాజు అల్లుడు రచ యిత, నటుడు శంకర్‌రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతమాత చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జ్యోతిప్రజ్వళన చేశారు. అనంతరం ఆయన దేశభక్తి నృత్యాలను, గీతాలను ఆలపించి కళాకారులను సత్కరించి మాట్లాడారు. భారత సైన్యానికి మనందరం ఎల్లవేళల రుణపడి ఉంటామన్నారు. సైన్యం త్యాగాలను కొనియాడాల్సిన అవసరం ఉందన్నారు. కళాక్షేత్ర అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ గత ఆరు రోజుల నుంచి భారత్‌మాతాకి జై నినాదంతో ఆడిటోరియం మార్మోగి పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్థల కళాకారులు వివి రమణారెడ్డి, పి దస్తగిరి, హనుమంతరావు చౌదరి, మహమ్మద్ మియా, హినాయత్, చాగంటి, సురప్ప, సివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీజీవి కళాక్షేత్రం కళాకారుల సంఘ ఆంజనేయులు దర్శకత్వంలో బావా ఎప్పుడు వచ్చితివి హాస్య నాటికలు ప్రదర్శించారు.



కళాకారులకు జ్ఞాపికలను అందచేసిన దృశ్యం

భార్యభర్తల మధ్య నమ్మకం అభిమానం ఉన్నప్పుడు కుటుంబ వ్యవస్థ సక్రమంగా ఉంటుందనే సారాంశంతో ప్రపంచ కుటుంబ వ్యవస్థ దినోత్సవం రోజు ఈ నాటకం ప్రదర్శించడం విశేషం. ఇందులో ఎలక్ట్రిషన్‌గా బాస్కర్, అన్నయ్యగా మహమ్మద్ మియా, ఆఫీసర్‌గా చల్లా నవీన్ కుమార్ నాయుడు, హీరో పాత్రలో సంఘం ఆంజనేయులు, హీరోయిన పాత్రలో గొల్లపుడి రేణుకలు నటించారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య, శంకర్రాజు నాటక కళాకారులను జ్ఞాపిక, షీల్డ్‌లతో సత్కరించారు. నేడు జబర్ధస్త్ వినోద వల్లరి ఏడోరోజు జై జవాన్ కల్చర్‌లో బాగంగా జబర్ధస్త్ వినోద వలరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో వినోదిని, నవీన్, అప్పారావు, భరద్వాజ్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును కలిసిన ఎంపీ శబరి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం నంద్యాల ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఎంపీ శబరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంఇంచి శాలువాతో సన్మానం చేశారు. ఈసందర్భంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ నామిత్రుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘ మంత్రి వర్గ సహచరుడు, ప్రస్తుత రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ 75వ పుట్టిన రోజును పురష్కరించుకొని నంద్యాలకు వచ్చానన్నారు. ఇంత దూరం మీరు వచ్చారంటే మీ ఇద్దరి అనుబంధం, స్నేహం తెలియజేస్తుందని ఎంపీ శబరి అన్నారు.

# పేదలకు అండ సిఎం రిలీఫ్ ఫండ్

## – ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త బోయ నాగమద్దయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో గురువారం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆయన భార్య సుధారాణికి ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 1,22,000ల చెక్కును అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తమ కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు తలారి విజయుడు, పార్టీ నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఎల్ఐసి మద్దయ్య, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకురావడమే లక్ష్యం

## – 17న సిఎం పర్యటనను విజయవంతం చేద్దాం

## – టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రజా వేదిక నిర్వహించడం తద్వారా నిరుపేద కుటుంబాల ను వృద్ధిలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం పి 4 తలపెట్టిందని టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న సిఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్నారని సిఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఎం చంద్రబాబు కర్నూలు జిల్లాకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకురావడం జరిగిందని, జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి సమానంగా చేయలన్న ఉద్దేశ్యంతో ఈ నెల 17న పాణ్యం నియోజకవర్గలలో పర్యటిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రైతుబజారు సందర్శన, ప్రజా వేదిక సభ ఉంటుందని తెలిపారు. కావున సిఎం చంద్రబాబు పర్యటనను నాయకులు, కార్యకర్తలు, తెదేపా అభిమానులు భారీగా హాజరైన జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, నాయకులు నంద్యాల నాగేంద్ర, యస్ ముంతాజ్, జె పుల్లయ్య, కె మహేష్‌గౌడ్, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావు చౌదరి, షేక్షావలి, బేత క్రిష్ణుడు, నందిమధు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ చెన్నకేశవుని రథోత్సవం



**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం నూతనంగా నిర్మించిన రథంపై ఇరువురు దేవేరులతో శ్రీ స్వామి వారిని ఆశీనులను చేసి వివిధ రకాలైన పుష్పమాలికలతో అలంకరింప చేసిన నూతన రథోత్సవ కార్యక్రమము అత్యంత వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. ఈ నూతన రథాన్ని చల్లా విఘ్నేశ్వర రెడ్డి రూ. 45లక్షల రూపాయల తన సొంత నిధులతో నిర్మించి శ్రీ స్వామి వారికి సమర్పించారు. గురువారం నిర్వహించిన రథోత్సవంలో కోలాటాలు, చెక్కభజనలు, కేరళ డ్రమ్ములు వంటి అనేక సాంస్కృతిక కార్యకలాపాలతోను మంగళ వాయిద్యాలతోను స్వామి వారి రథయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో రథము వెంట చల్లా విఘ్నేశ్వర రెడ్డి, చల్లా రఘునాథ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మిద్దె రమణ, బత్తిని మధుసూదన్ గౌడ్, పలువురు గ్రామ పెద్దలు, పలువురు వందలాదిగా ప్రజలు మహిళలు ఎంతో ఉత్సామంతో రథ కార్యక్రమంలో పాల్గొని జై చెన్నకేశవ నినాదంతో గ్రామం అంతా మారుమోగింది.